నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 23 నవంబర్ 2025 పేజీలు 10

# సైబర్ నేరాలపై అవగాహన

## కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రజల భయం,అత్యాశే సైబర్ నేరగాళ్ళకు పెట్టుబడిగా మారుతుందని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రతి ఒక్కరికి అప్రమత్తత ఎంతో అవసరమని ఆయన సూచించారు. శనివారం చార్మినార్ ప్రాంగణంలో నిర్వహించిన "జాగృత్ హైదరాబాద్-సురక్షిత్ హైదరాబాద్" సైబర్ నేరాల అవగాహన కార్యక్రమానికి

మిగతా 2లో

## ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే

# కఠిన చర్యలు



మియాపూర్, మేజర్ న్యూస్ : ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పౌరులు ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు సహకరించాలని మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ అన్నారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్ఎంటీ స్వర్ణపురి రోడ్డు నుంచి జేపీ నగర్ రోడ్డు వరకు ఉన్న రహదారికి ఇరువైపులా వెలసిన ఫుట్‌పాత్ ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ ఫుట్‌పాత్ లను ఆక్రమిస్తే ఎవరినీ విడిచిపెట్టేది లేదని, ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని తెలిపారు.

# జీవో 46తో బీసీలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి
- బిసి, ఎస్సీ, ఎస్టీలకు జీవోతో తీవ్ర అన్యాయం
- హైకోర్టులో వాదనలు ముగియకముందే జీవో జారినా
- అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలి
- ప్రధాని మోడీపై ఒత్తిడి తేవాలి
- కోర్టు జడ్జిమెంట్ వచ్చేవరకు ఆగాలి
- ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వంతో యుద్ధమే
- రెండు రోజుల్లో బీసీ సంఘాలతో సమావేశం
- తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జీవో 46ను విడుదల చేసి బీసీలను మోసగించిందని, వెంటనే జీవోను ఉపసంహరించుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల్లో అన్ని బీసీ సంఘాలతో సమావేశమై పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, జేఏసీ నాయకులు కొండా దేవయ్య లతో కలిసి ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను కలిపి 50 శాతం లోపు రిజర్వేషన్లు కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి మార్గదర్శకాలను విడుదల చేయడం దారుణమన్నారు.బీసీల రిజర్వేషన్లపై ఒక వైపు హైకోర్టులో వాదనలు కొనసాగించడానికి గడువు ఉన్నప్పటికి ఆ దిశగా నిబద్ధతతో చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ముందుగానే చేతులు ఎత్తివేసి జీవోను ఎందుకు విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు.42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని, అందుకు కట్టుబడి ఉన్నామని, గత రెండేళ్లుగా ప్రభుత్వం ప్రకటిస్తూ బీసీలను మోసం చేస్తూ మభ్యపెట్టిందని విమర్శించారు.ఈ నెల 20న డెడికేటేడ్ కమిషన్ నివేదిక ఇచ్చిందంటూ, ఆ నివేదిక ఆధారంగా జీవో 46ను విడుదల చేస్తున్నామని

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
ఆదివారం
23 నవంబర్ 2025

# సైబర్ నేరాలపై అవగాహన

**మొదటి పేజీ తరువాయి :** నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు అధికారులతోకల్సి చార్మినార్ పరిసరాల్లో సైబర్ క్రైమ్ నివారణ కరపత్రాలను స్వయంగా నగర పోలీస్ కమీషనర్ పంపిణీ చేశారు. అనంతరం చార్మినార్‌నుంచి మదీనావరకు తలపెట్టిన సైబర్ క్రైమ్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతోకల్సి సైబర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని సైబర్ నేర రహితంగా మార్చాలనే ఉద్దేశ్యంతో ప్రతి మంగళ,శనివారాల్లో జాగృత్ హైదరాబాద్-సురక్షిత్ హైదరాబాద్ సైబర్ నేరాల అవగాహన కర్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారంలో ఈ రెండు రోజులు ప్రతి ఇంటికి పోలీస్ అధికారులు వెళ్ళి అవగాహన కల్పిస్తున్నారని,అవగాహన లేమితోనే అనేక మంది సైబర్ నేరాల బాధితులవుతున్నారన్నారు. ఏ రకమైన సైబర్ మోసం అయినా,వాటికి అడ్డుకట్ట వేయాలంటే ప్రజలకు స్వీయ అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల నివారణకు ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామని,స్వచ్ఛంధంగా వాలంటీర్లుగా ముందుకు వచ్చే వారు సైబర్ సింబాలుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో ఒక సైబర్ సింబా తయారై తన కుటుంబాన్ని ,సమాజాన్ని సైబర్ మోసాలనుంచి ర క్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఫోటోలు, వ్యక్తిగత వివరాలను సోషల్



మీడియాలో అప్లోడ్ చేయవద్దని, ఆలా చేస్తే,ట్రాప్ చేసి మోసం చేసే అవకాశం ఉందన్నారు. పిల్లలు సోషల్ మీడియాకు అడిక్ట్ అవుతున్నారని,ఆడ పిల్లలు అజ్ఞాత వ్యక్తులతో ఛాటింగ్‌చేసి,వ్యక్తిగత వివరాలు సమర్పించుకుని బాధితులు అవుతున్నారన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురిఅయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా హెల్ప్ లైన్ నెం.1930కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర అడిషనల్ సి.పి. ఎం. శ్రీనివాస్, సౌత్ జోన్ అడిషనల్ డి.సి.పి.ఎం. మాజీద్, సౌత్ జోన్ డివిజన్ ఏ.సి.పి.లు పి.చంద్రశేఖర్,సిహెచ్.చంద్రశేఖర్,జి.శ్యామ్‌సుందర్,ఎం.ఏ. జావీద్‌తోపాటు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## భారతి పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ

- సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి
- సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యం లో శనివారం సికింద్రాబాద్ ఆశ్రిత బాయ్స్ హెూమ్ కు నిత్యావసర సరుకులను అందజే శారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ అమెరికా సెన్ ఫ్రాన్సిస్కో లో నివాసం ఉంటున్న భారతి పుట్టినరోజు సంద ర్భంగా ఆమె అందజేసిన రూ 6000 ఆర్థిక సహాయంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు తెలిపారు. ఈ హస్టల్ లో ఉంటు న్న పిల్లలకు రూ 6000 ఖరీదైన బియ్యం, కందిపప్పు, ఆయిల్, రవ్వ, అటుకులు, మర మరాలు, ఇతర కిరణా సరుకులు పంపిణీ చేశామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు దాతలు విరాళం అందజేయాలని, మీ విరా ళాలను సురభి వారధి ఫౌండషన్ నేతృత్వం లో పేదలకు అవసరమైన సేవా కార్యక్రమా లకు వినియోగిస్తామని చెప్పారు. నూతన దుస్తులు, మందులు, పుస్తకాలు, కిరాణా సామాగ్రి తదితర మైనవి అందజేస్తామని తెలిపారు. సహృదయులైన దాతలు, స్నేహితులు, బంధువులు ముందుకువచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందజేసి సురభి వారధి ఫౌండేషన్ చేసే సేవా కార్య క్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణలో సహకరించిన దాత భారతికి, డాక్టర్ ఎం బి ఆర్ కామేశ్వర రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## చూడగలిగే గాజు పైకప్పు బరువు కెరీర్‌కు ఎందుకు అడ్డంకి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:సైజు కంటే నైపుణ్యాలు ముఖ్యమైన మెరిటోక్రటిక్ ప్రపంచంలో మనం జీవిస్తున్నామని మేము నమ్మాలనుకుంటున్నాము . కానీ ఏదైనా బోర్డు రూమ్‌లోకి అడుగు పెట్టండి, చిత్రం వేరే కథను చెబుతుంది. నియామక నిర్ణయాల నుండి నాయకత్వ దృశ్యమానత వరకు, ఊబకాయంతో నివసించే నిపుణులు కనిపించని, కానీ చాలా నిజమైన, కెరీర్ శిక్షను ఎదుర్కొంటారు. మీరు ఎప్పుడైనా దీనిని అనుభవించి ఉంటే, ఇది డాక్యుమెంట్ చేయబడిన పక్షపాతం కాబట్టి మీరు ఒంటరిగా లేరు. ప్రపంచవ్యాప్తంగా, ఆధారాలు స్పష్టంగా ఉన్నాయి. ఊబకాయం ఉన్న వ్యక్తులు ఉపాధికి తక్కువ అనుకూలంగా ఉన్నారని పరిశోధనలో తేలింది. రిక్రూటర్లు ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం ఇవ్వకముందే వారిని 'తక్కువ నాయకత్వ సామర్థ్యం' 'తక్కువ సామర్థ్యం' కలిగి ఉన్నారని గ్రహిస్తారు. ఈ పక్షపాతం వ్యక్తులను నియమించకుండా ఆపడమే కాదు, అది వారి జీతంలో కూడా ప్రతిబింబిస్తుంది. మరొక అధ్యయనం బరువు ఆదాయం మధ్య ప్రత్యక్ష, ఇబ్బందికరమైన సంబంధాన్ని కనుగొంది. ఏదైనా బరువు పెరగడానికి ఆర్థిక జరిమానాను ఎదుర్కొన్న మహిళలకు ఈ పక్షపాతం చాలా తీవ్రంగా ఉంది. ఆశ్చర్యకరంగా, పురుషులు తరచుగా కొంత బరువు పెరిగినందుకు అధిక వేతనంతో బహుమతి పొందుతారని, మహిళలు సన్నగా ఉన్నందుకు మాత్రమే బహుమతి పొందుతారని అధ్యయనం కనుగొంది. ఇది పాశ్చాత్య సమస్య మాత్రమే కాదు. ఈ పక్షపాతం భారతదేశంలో కూడా ఉంది. ఈ కళంకం ఎల్లప్పుడూ లోతైన అపార్థంలో పాతుకుపోతుంది. హైదరాబాద్ మాగ్నా సెంటర్స్‌లో కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ ఆర్ సంతోష్ ఇలా వివరిస్తున్నారు, "రోగులపై వృత్తిపరమైన ఆర్థిక టోల్ బరువు కళంకం పడటం మేము చూస్తున్నాము. నాకు తెలివైన, ప్రతిష్టాత్మకమైన అధిక అర్హత కలిగిన రోగులు ఉన్నారు, అయినప్పటికీ వారు ఉద్యోగాలు లేదా పదోన్నతుల కోసం పదేపదే విస్మరించబడుతున్నారు. యజమానులకు మొదటి అత్యంత కీలకమైన దశ ఏమిటంటే ఊబకాయం అంటే ఏమిటో చూడటం. ఇది సంక్లిష్టమైన, దీర్ఘకాలిక వైద్య పరిస్థితి, వ్యక్తిత్వ లోపం కాదు."అత్యంత బాధాకరమైన భాగం ఏమిటంటే రోగులు తరచుగా తమను తాము నిందించుకుంటారు. ఊబకాయం



ఉన్న 56% మంది వ్యక్తులు తమ బరువుకు పూర్తి స్వీయ బాధ్యతను స్వీకరిస్తారని అధ్యయనం కనుగొంది. కానీ ఈ నమ్మకం వ్యాధి యొక్క సంక్లిష్ట జీవశాస్త్రాన్ని విస్మరిస్తుంది. ఊబకాయం అనేది దీర్ఘకాలిక, పునరావృతమయ్యే మరియు ప్రగతిశీల వైద్య పరిస్థితి, మరియు రోగులు సగటున నాలుగు తీవ్రమైన బరువు తగ్గించే ప్రయత్నాలు చేస్తారు. సమస్య ప్రయత్నం లేకపోవడం కాదు.మీరు బరువు తగ్గినప్పుడు, మీ శరీరం జీవక్రియ అనుసరణ అనే శక్తివంతమైన జీవసంబంధమైన మనుగడ విధానంతో తిరిగి పోరాడగలదు. మీ జీవక్రియ మందగిస్తుంది ఆకలి హార్మోన్లు పెరుగుతాయి, బరువును తిరిగి పొందడానికి శక్తివంతమైన డ్రైవ్‌ను సృష్టిస్తాయి. అందుకే 44% మంది రోగులు విజయవంతంగా బరువు తగ్గిన తర్వాత బరువును తిరిగి పొందుతున్నట్లు నివేదించారు. వారు విఫలమవడం లేదు, వారి శరీరాలు శక్తివంతమైన జీవసంబంధమైన లిపిని అనుసరిస్తున్నాయి. జీవశాస్త్రాన్ని అర్థం చేసుకోవడం ద్వారా, మనం 'తక్కువ తినండి, ఎక్కువ కదలండి' అనే సరళమైన సలహాను దాటి ముందుకు సాగాలి. ఆధునిక, వైద్యుల నేతృత్వంలోని ప్రణాళిక ఆరోగ్యకరమైన జీవనశైలిని శక్తివంతమైన, ఆమోదించబడిన వైద్య చికిత్సలతో మిళితం చేస్తుంది.ఆధునిక ఊబకాయం నిర్వహణ లక్ష్యం స్కేల్‌పై కేవలం సంఖ్య కాదు. ఇది ఆరోగ్యాన్ని తిరిగి పొందడం, విశ్వాసాన్ని పునరుద్ధరించడం ఈ అన్యాయమైన అడ్డంకులను తొలగించడం. ఇది ప్రజలకు వారి పరిమాణం ఆధారంగా కాకుండా, వారి ప్రతిభ నైపుణ్యాల ఆధారంగా సమాన స్థాయిలో పోటీ పడటానికి అవసరమైన ఆరోగ్యాన్ని అందించడం గురించి."మీ కెరీర్‌ను మీ సహకారాల ద్వారా కాదు, మీ ఆకృతుల ద్వారా నిర్వచించాలి. మీ బరువు మిమ్మల్ని వెనక్కి తగ్గిస్తున్నట్లు మీరు భావిస్తే, అది మీ తప్పు కాదని తెలుసుకోండి. మొదటి అడుగు వేసి, మీ ఆరోగ్యానికి సమగ్రమైన శాస్త్రీయమైన విధానం గురించి మీ వైద్యుడితో మాట్లాడండి.

## జీవో 46తో బీసీలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి :**ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.సీఎం ఎ.రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి 42 శాతం రిజర్వేషన్లపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి చేయాలని సూచించారు.ప్రధాన మంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళితే పరిష్కారం అయ్యేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికలను వాయిదా వేసి కోర్టులో జడ్జిమెంట్ వచ్చేంత వరకు అగాలని కోరారు.లేని పక్షంలో బీసీల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు టి రాజ్ కమార్ పగిళ్ల సతీష్ చిక్కుడు బాలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంజాగుట్టలో పాదచారుపై గుర్తు తెలియని వ్యక్తి మృతి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజా గుట్ట గల్లేరియా మాల్ సమీపంలోని మెట్రో స్టేషన్ ఎదుట పాదచారుపై ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. బుధవారం ఉదయం 08:09 గంటల సమయంలో డయల్ 100కి మౌనిక అనే స్థానిక మహిళ ఫోన్ చేసి ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు సమాచారమివ్వడంతో, పట్రోలింగ్ డ్యూటీలో ఉన్న పంజాగుట్ట పోలీసు కానిస్టేబుల్ దత్తాత్రేయ సింగ్ అక్కడికి చేరుకున్నారు.స్థానికులు ఇప్పటికే 108కు సమాచారం ఇవ్వగా, వైద్య సిబ్బంది వ్యక్తిని పరిశీలించి ఆయన అప్పటికే మృతి చెందారని తెలిపారు. సుమారు 50 సంవత్సరాల వయస్సు గల మృతుడు నీలిరంగు ఊదిగొదిగిన స్వెటర్, గోధుమరంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఆయన వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి భద్రపరిచారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు దర్యాప్తు అధికారి టి. పోచయ్య తెలిపారు.

## సీసీ రోడ్డు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని పవనగిరి ఫేస్ 3 లో నిర్మాణం పూర్తయిన సిసి రోడ్డును స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి ప్రారంభించారు. సుమారు రూ.33 లక్షలతో చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడంతో కాలనీ మహిళా బృందం, సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు హరిప్రసాద్, మాధవరెడ్డి, సాయిలు గౌడ్, సైదిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, హరినాథ్, లక్ష్మారెడ్డి, కాలనీవాసులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఓపెన్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ప్రారంభం




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఓపెన్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త శనివారం ప్రారంభించారు. చెంగిచెర్లలో శాలిని సురేష్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఏపూరి స్వరూప రాణి మెమోరియల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో గ్రామీణ క్రీడాకారులు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శాలిని సురేష్, శ్రీ యూవీఎన్ బాబు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ కోశాధికారి వంశీ, మేడ్చల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి హర్ష, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డివి సుద్దపూస మాటలు

## పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు పోటీ చేయకుండా చట్టం తేవాలి

## బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వి సుద్దపూస మాటలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్పించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీ సులతో కాలయాపన చేయకుండా ఏ ఎన్నికల్లో కూడా తిరిగి పోటీ చేయకుండా నూతన చట్టాన్ని తీసుకురావాలన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు ప్రజా తీర్పును కాలరాస్తున్నారని ఆయన ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు తిరిగి ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన చట్టాన్ని తీసుకురావాలని అజయ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిదులుగా ఎన్నికైన వారు ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా సుప్రింకోర్టు కూడా గట్టి తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారు. పిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి తిరిగి పోటీలో నిలబడకుండా చట్ట బద్దతతో కూడిన నూతన చట్టాన్ని తీసుకురావాలన్నారు. పార్టీ ఫిరాయింపు దారులపై ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చట్టం తేవాలని, లేక పోతె భవిష్యత్‌లో ప్రజా ధనం, ప్రజా తీర్పును వ్యతిరేకించిన వాళ్లమవుతామని డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ప్రాంతీయ భాష చిత్రాల దర్శకులు-నిర్మాతలు-నటీనటులకు మెమోంటోలను అందజేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నార్త్ ఈస్ట్ సినీమా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐమాక్స్ థియేటర్‌లో ప్రాంతీయ భాష చిత్రాల దర్శకులు,నిర్మాతలు,నటీ,నటులకు,డెలిగేట్‌లకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మెమోంటోలను,ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాల,సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సినిమా మాధ్యమానికి ఏల్లలు లేవని,తెలంగాణలో అనేక చారిత్రక వారసత్వ కట్టడాలు ఉన్నాయని ప్రకృతి వైవిధ్యం ఉన్నదని సినిమా నిర్మాణాలకు అనువైన పరిస్థితులు ఉన్నట్లు ఆయన చెప్పారు. సినిమా రంగానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని,తెలుగు సినిమాలు హాలీవుడ్‌తో పోటీపడి ఆస్కార్ అవార్డులను సాధించాయని ఆయన గుర్తు చేశారు. ప్రపంచ ప్రఖ్యాత స్టూడియోలు,నిర్మాణ వసతులు హైదరాబాద్‌లో ఉన్నాయని,సినిమా నిర్మాణానికి తెలంగాణను మొదటి ప్రాధాన్యతగా ఏంపిక చేసుకోవాలని ఆయన సూచించారు. ఈశాన్య భారత సినిమాలు తీయుటకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో అస్సాం రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంస్థల మధ్య చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని పరస్పరం అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎఫ్.డి.సి.చైర్మన్ దిల్‌రాజు, అస్సాం అడిషనల్ చీఫ్ సెక్రెటరి డా. బి. కళ్యాణ్ చక్రవర్తి,సిక్కిం రాష్ట్ర ఎఫ్.డి.సి. చైర్మన్ సిమత కిశోర్,తెలంగాణ ఎఫ్.డి.సి.ఎం.డి.సిహెచ్.ప్రియాంక,అస్సాం ఎఫ్.డి.సి. యం.డి. ప్రశాంత బారువా తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన ఆర్డర్‌ను వెంటనే ఎత్తివేయించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే మనసురాబాద్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ రాఘవేంద్ర హొటల్ ఎదురుగా ఉన్న దుకాణాలను ఎలాంటి నోటీసులు లేకుండా సీజ్ చేయించడం పై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనంపల్లి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, బద్దం ప్రేమేందర్ రెడ్డి ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల కారణంగా కూలిపోయే ప్రమాదం ఉన్న పాత దుకాణాల పునరుద్ధరణ కోసం 100 ఫీట్ల రోడ్డుకు పూర్తి సెట్‌బ్యాక్‌తో, ట్యాక్స్, కరెంట్ బిల్లులు రెగ్యులర్‌గా చెల్లిస్తు డిప్యూటీ కమిషనర్‌కు ముందే రాతపూర్వకంగా యజమానులు వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇన్ని ప్రక్రియలు పాటించిన తర్వాత కూడా ఎమ్మెల్యే తన కోపాన్ని తీర్చుకోవడమే లక్ష్యంగా, అధికారులను ఒత్తిడి చేసి మడిగలను సీజ్ చేయించాడని వారు మండిపడ్డారు. మన్సూరాబాద్‌లో ఎమ్మెల్యే ఉన్నది లేనట్లు లేని విషయాలు ఉన్నట్లు చూపిస్తూ సోషల్ మీడియాలో మార్ఫింగ్, ఎడిటింగ్, పేస్టింగ్‌లతో తప్పుడు ప్రచారాలు జరిపి ప్రజల్లో భయాన్ని, సందిగ్ధతను సృష్టించడం ఎమ్మెల్యే మరియు అనుచరుల పని అని విమర్శించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే తన సొంత వారిని ఉన్నతస్థానాల్లో విదేశాలకు పంపించి, యువతను తప్పు చేస్తే మందలించాల్సింది పోయి, స్థానిక యువతను మంచిదారి చూపకుండా తప్పుదారి పట్టిస్తున్నాడని బీజేపీ నాయకులు ఘాటుగా విమర్శించారు. అమాయక ప్రజల ఆస్తులపై అడ్డగోలుగా దాడులు చేస్తే, బీజేపీ తీవ్రమైన నిరసనలకు దిగడానికి వెనుకాడదని, సీజ్ ఆర్డర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేసిన అనంతరం ఎక్కడ అన్యాయం జరిగిన బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, మొర్చా నాయకులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# డిస్కవరీ వోక్స్ స్కూల్లో ఘనంగా అకార్నియా 2.0

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, లక్ష్మారెడ్డి పాలెంలో ఉన్న డిస్కవరీ ఓక్స్ పాఠశాలలో "లైట్స్, కెమెరా, అకార్నియా 2.0 కళామహోత్సవం"తో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలను విద్యార్థులు అద్భుతంగా ఆవిష్కరించారు. విభిన్న వేషధారణలు, ఆకట్టుకునే హావభావాలు, నృత్యకౌశలంతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ ఫ్యాషన్ డిజైనర్, సినిమా దర్శకురాలు నీరజ కోన, హీరో నితిన్ భార్య షాలిని ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ నీలిమా ప్రిన్సిపాల్ సారా అంజుమ్ కార్యక్రమంలో పాల్గొని, గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ వేడుకల్లో పాఠశాల కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## పిల్లల మనో వికాసానికి సైన్స్ ఫేయిర్ దోహదపడుతుంది

### కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపిల్లల మనో వికాసానికి సైన్స్ ఫేయిర్ ఎంతగానో దోహదపడుతుందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సాహెబ్‌నగర్‌లోని ఆర్యభట్ట పాఠశాలలో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన తిలకించి ప్రదర్శనలో ఉన్న నమూనాల పని తీరును విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మాధురి దేవి, ఝాన్సీరాణి, అక్షయ, అక్షిత, ప్రియాంక, హెన్న, అంజలి, మౌనిక, శిల్పా, బాలమణి, అభిషేక్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన డీసీపీలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: కొత్తగా వచ్చిన డీసీపీలు శనివారం బాధ్యతలు చేపట్టారు. మహేశ్వరం డీసీపీగా కే. నారాయణ రెడ్డి, మల్కాజిగిరి డీసీపీగా సిహెచ్ శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు రాచకొండ సిపి సుధీర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణ రెడ్డి యాదాద్రి భువనగిరి డీసీపీగా, శంషాబాద్ డీసీపీగా, వికారాబాద్ తర్వాత మళ్లీ రాచకొండ కమిషనరేట్ మహేశ్వరం డీసీపీగా వచ్చారు. సిహెచ్ శ్రీధర్ ఇంటిలిజెన్స్ నుండి వచ్చారు..

## సీఎం రిలీఫ్ పండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ పండ్‌నుప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన బొక్క రఘువీ ర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించు కున్నారు.దీంతో సీఎం రిలీఫ్ పంఢ్‌కు ధరఖాస్తు చేసుకోగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సహకారంతో 27 వేల రూపాయలు మంజూరు కావడంతో అట్టి చెక్కును శుక్రవారం ప్రకాష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డితో కలిసి లబ్దిదారునికి అందించారు.

**IN THE COURT OF THE HON'BLE**
**PRL. SENIOR CIVIL JUDGE,**
**MEDCHAL-MALKAJGIRI DIST**
**AT: MALKAJGIRI**
**SOP. No. 40 OF 2025**

BETWEEN:
**Jannu Bhagya and others** **...Petitioners**
AND
**The Tahsildar Kapra Mandal and others** **...Respondent**
To
**All Concerned**

**NOTICE**

That the above named plaintiff filed the above case for grant Succession Certificate in favour Petitioners against the defendants and the above case is pending before the Hon'ble Prl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri and the above case is posted on **10-12-2025** for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on **10-12-2025. At: 10:30 AM** either in person or through an advocate, failing which the matter will be decided as per the Law in your absence.

**SCHEDULE OF PROPERTY**

Motor car bearing registration AP 29 TA 3025, Motor Cab, Force Motors Limited Saloon Toofan Diesel BS III, Chassis No. MC1D4DKKAXCP019925, Engine No. D27055470, Registered at registering authority Ibrahimpatnam referred as suit property.

(BY ORDER OF THE COURT)
**Sd/- SUDHIR BABU BUDAMPALLY**
**Advocate**
**Mobile No. 9948732689**

# నేరాల నియంత్రణకు సంక్షేమ సంఘాల సభ్యులు సహకరించాలి

### జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం సూచన

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాల సభ్యుల సహకారంతో నేరాలను నియంత్రించి నిందితులను శిక్షించగలమని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం తెలిపారు . కూకట్ పల్లి డివిజన్లోని పాపిరెడ్డి నగర్ లో గల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సిఐ వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు . బస్తీలో చేపట్టే అక్రమ పార్కింగ్ల ద్వారా ఎవరికైనా అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలంటే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటుగా ప్రమాదాలు చోటు చేసుకునే ఆస్కారం ఉందన్నారు. అంబులెన్స్ ఇతర వాహనాలు సరైన సమయంలో చేరుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్న వారు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా గంజాయి సేవించే యువతతో నేరాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. గంజాయి విక్రయాలు వాడకాలను పూర్తిగా నిషేధించాలంటూ అవగాహన కల్పించారు. బస్తీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను ఇట్టే నియంత్రించగలమన్నారు . బస్తీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు



ఆటంకం కల్పిస్తూ ప్రజలను తికమక పెడుతూ అసత్య ఆరోపణలు చేసే వారిపై ఫిర్యాదు చేస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు . అనంతరం హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయలకే 20 లీటర్ల వాటర్ ప్లాంటును సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి , ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పి. ధర్మారావు ,అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, కె.వి.రాజు, రాపోలు తిరుపతిరెడ్డి , వనం ఆంజనేయులు, ఎం శ్రీనివాస్, ముత్యం వెంకట్ రెడ్డి, తడకల రాజిరెడ్డి, రామిరెడ్డి , సత్యనారాయణరెడ్డి, తాటి కిరణ్ , హనుమంత రెడ్డి , ప్రకాష్ , లక్ష్మమ్మ , మనక్క, సులోచన, శివ, యాదవ రెడ్డి , కనకయ్య, మహిళా నేతలు ,బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోరా స్నాతకోత్సవం! !




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆరోరా విద్యా సంస్థల స్నాతకోత్సవం జరిగింది.సమావర్తన్ – పేరున ఈ కార్యక్రమం జరిగింది.ఆరోరా పీజీ కాలేజీల ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. రిటైర్డ్ ఐ ఏ ఎస్ దా.ఎమ్.గోపాల కృష్ణ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పరిశోధన దృక్పదం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్ధులకు పట్టాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంలో ఎం బీ ఏ/ ఎం సీ ఏ విభాగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్వర్ణ పతకాలను ప్రతిభా పత్రాలను అందించారు.కళాశాల సెక్రటరీ నిమ్మటూరి రమేష్ బాబు ప్రసంగిస్తూ విద్యార్థులు తమ కేరీర్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య భూమిక వహించినవారు– డా. డి. శిరీష డా.వీ శ్రీ జ్యోతి డా. జి.దీపిక సభలో పాల్గొన్నారు. అధ్యాపకులు విద్యార్థులు పారేంట్స్ వాలెంటీర్స్ పాల్గొన్నారు.అందరికి నిర్వాహకులు కృత్ఞతలు తెలిపారు ప్రొ. శ్రీ నగేష్ డా. విశ్వనాద్ శ్రీధర్ వీర మల్ల కమల జైన్ కొలకనూరి సూర్య నారాయణ మూర్తి అతిదులుగా పాల్గొన్నారు.

# ఎంపి ఈటల రాజేందర్ సహాకారంతో పవర్ బోర్ల నిర్మాణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ మంజూరు చేసిన నిధులతో పవర్ బోరు నిర్మాణ పనులు చేపడుతున్నామని మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం మౌలాలి డివిజన్ పరిధి లోని ఓల్డ్ సఫిల్ గూడ భజన మండలి దగ్గర నూతనంగా చేపట్టబోయే పవర్ బోరు నిర్మా ణ పనులకు ఆమె భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ సునీత శేఖర్ యాద వ్ మాట్లాడుతూ ప్రతి వేసవి కాలంలో పలు బస్తీలలో స్థానికులు వాడుక నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో స్థానికుల వినతి మేరకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో అవ సరమైన నిధులు తీసుకుని వచ్చి, పలు కాల నీలలో తాను కొత్తగా పవర్ బోర్లు వేయిస్తు న్నట్లు ఆమె చెప్పారు. దీంతో నీటి సమస్య తో బాధపడుతున్న బస్తీ వాసులకు కొంత ఊరట కలుగుతుందన్నారు. మౌలాలి డివి జన్ లోని వివిధ కాలనీలలో పవర్ బోర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ ఈటల రాజేందర్ కు ఈ సందర్భంగా కార్పొ రేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, ఓబీసీ నాయకులు పి.కిరణ్, వెంక టేష్ నేత, చింతల శేఖర్, అరుణ్, మహేష్, రఘు, విమల, కాలనీ అధ్యక్షుడు సత్యనారా యణ, రాములు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వందేమాతరం జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా బీజేపీ గాంధీనగర్ డివిజన్ ఆధ్వర్యంలో డివిజన్ లోని అభ్యుదయ హై స్కూల్ విద్యార్థులతో వందేమాతరం గీతాలాపన చేయించి వారిచేత వాగ్దానం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ , గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ , సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి భారత్ గౌడ్ ,బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు వారితో పాటు బిజెపి నాయకులు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు. చంద్రశేఖర్ తివారీ మాట్లాడుతూ వందేమాతరం అనేది భారత జాతీయ గీతం. దీనిని బంకిం చంద్ర ఛటర్జీ రచించారు, స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం ప్రజలకు స్ఫూర్తినిచ్చిందన్నారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సమస్త జాతిని ఒకటి చేసిన వందేమాతరం గీతానికి 150 ఏళ్లు గడిచినా సందర్భంగా లివిదేశీ వస్తువులను భాష్కరించి, స్వదేశి వస్తువులను కొనుగోలు చేయాలని తద్వారా భారత జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలని విద్యార్దులు,యాజమాన్యం మరియు బిజెపి నాయకులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో లిబిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు టి.గోపాల్, రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్, రాజు,సురేష్ రాజు, ఆనంద్ రావు, శ్రీనివాస్ యాదవ్,సాయి కుమార్,నీరజ్, జ్ఞానేశ్వర్, సంధ్య రాణి,సంయుక్త రాణి,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో 'ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్' కార్యశాల





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ ఆధ్వ ర్యంలో శుక్రవారం నగరంలో 'ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్' రాష్ట్ర స్థాయి కార్యశాల సమావేశం జరిగి ంది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఇన్ చార్జ్ రాజాజి, తమిళ నాడు, మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు,చంద్రశేఖర్ జి హాజరై పార్టీ శ్రేణుల కు దిశా నిర్దేశనం చేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికా రి జీడి బాలచందర్ గౌడ్, ఉపాధ్య క్షుడు శ్రీని వాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళి..!!



యువ ఇంజనీర్ చంద్ర మౌనేష్ 3వ వర్ధంతి సందర్భంగా గాయకుడు రవి మన్యూ కుమారుడు చంద్ర మౌనేష్.పలువురు చిత్రకారులు గాయనీ గాయకులు పాల్గొని చంద్ర మౌనేష్ కు ఘన నివాళులు అర్పించారు.:
**ముషీరాబాద్‌ మేజర్ న్యూస్**

# క్లీన్ ఎనర్జీతో 17 ఏళ్ల ప్రయాణం ట్రూజాన్ సోలార్ సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో సౌర విద్యుత్ పరిష్కారాలకు విశ్వసనీయమైన రూఫ్‌టాప్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన ట్రూజాన్ సోలార్ యజమాని సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ 17వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా సంస్థ సాధించిన సాంకేతిక పురోగతి, మార్కెట్ విస్తరణ, సేవా ప్రమాణాలు ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆరు రాష్ట్రాల నుండి వచ్చిన 400 మందికి పైగా ఉద్యోగులు, 30కి పైగా డీలర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంస్థ భవిష్యత్ వ్యూహాలను నాయకత్వ బృందం ప్రకటించింది. దేశవ్యాప్తంగా విస్తరణ, నూతన సాంకేతిక పరిష్కారాల ప్రవేశపెంపు వంటి అంశాలు ఇందులో ప్రధానంగా చోటు చేసుకున్నాయి. "శుభ్రమైన, నాణ్యమైన, విశ్వసనీయ సౌర విద్యుత్‌ను అందించాలని భావించి 17 ఏళ్ల క్రితం ఈ సంస్థను ప్రారంభించాం. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అత్యుత్తమ సేవ అందించడం మా ప్రధాన ధ్యేయం," అని వ్యవస్థాపకుడు భవాని సురేష్ అన్నారు. గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు పూర్తిస్థాయి రూఫ్‌టాప్ సౌర వ్యవస్థలను అందిస్తున్న ట్రూజాన్ సోలార్ ఇప్పటివరకు 6,000కు పైగా ఇన్‌స్టాలేషన్లు పూర్తి చేసింది. బ్రాండ్ అంబాసడర్‌గా సూపర్‌స్టార్ మహేశ్ బాబు ఉండటం సంస్థ విశ్వసనీయతను మరింత పెంచిందని నిర్వాహకులు తెలిపారు. అలాగే, కేంద్ర మంత్రిత్వ శాఖ ఎం ఎన్ఆర్ఈ నుంచి తెలంగాణలో 'ఉత్తమ కంపెనీ' అవార్డుతో సహా అనేక పురస్కారాలు కూడా అందుకున్నట్లు పేర్కొన్నారు. సంస్థ ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా కార్యకలాపాలను రాబోయే 3, 4 ఏళ్లలో విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు సీఈఓ జె. శ్రీనివాస్ తెలిపారు. "ప్రతి నగరం, ప్రతి పట్టణంలో డీలర్ నెట్‌వర్క్‌ను బలపరుస్తూ, ఆధునిక సాంకేతికతతో కూడిన వినూత్న ఉత్పత్తులను అందిస్తున్నాం," అని చెప్పారు. భూస్థాపిత మెగావాట్ స్థాయి సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పిఎం–కుసుం పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టులను కూడా ట్రూజాన్ సోలార్ విజయవంతంగా అమలు చేస్తోంది.

# పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

### యూత్ కాంగ్రెస్ నేత నరేష్ జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి దొరుకుతుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ నేత నరేష్ 37వ జయంతి సందర్భంగా వైవీఎంఎల్ అమృతధార ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మైనంపల్లి హన్మంతరావు ఈ ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే నరేష్ మరణించడం బాధాకరమన్నా రు. ఆయన స్మృతి చిహ్నంగా ప్రతి యేటా వట్టిపల్లి యాద మ్మ అమృతధార ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న ఆ సేవా సంస్థ వైస్ చైర్మన్ మనోహ ర్, వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు. మున్ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను విరివిగా చేపట్టాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు సేవలందించడమే నిజమైన మానవ సేవ అన్నారు. ప్రజలకు సేవలందించడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ముందు వరుసలో ఉంటాయని ఈ సందర్భంగా వారి సేవానిరతిని మైనంపల్లి హన్మంతరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్య క్షుడు టి.వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ ల అధ్యక్షులు సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, సంతో ష్ రాందాసు ముదిరాజ్, షకీల్, రాము, మైముదాబేగం, షేక్ జాన్ బీ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ పీ జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగ, రామకృష్ణ, జ్యోతికుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ నిర్వహణ తీరుపై హిందీ ఉపాధ్యాయుల ఆందోళన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జారీ చేసిన "టెట్" నోటిఫికేషన్ లో హిందీ ఉపాధ్యాయులకు సంబంధం లేని గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులను 60 మార్కులకు పొందుపరచడం తగదని హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి తెలిపారు. దీని వల్ల "టెట్" పరీక్ష రాసే హిందీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని హిందీ భాషకు సంబంధం లేని గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులను హిందీ అభ్యర్థుల నుంచి తొలగించాలని కోరారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ హిందీ డిగ్రీ, ఎంఏ హిందీలో హిందీ లిటరేచర్ చదువుతారని, హిందీ పండిత శిక్షణలో కూడ హిందీ మెథడాలజీ చదివి ఉంటారని,గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులు చదివే అవకాశం ఉండదని గుర్తు చేశారు. అంతే కాకుండా బోధనలో కేవలం హిందీ భాషను మాత్రమే బోధిస్తారని చెప్పారు. 2018లోనే హిందీ భాషకు సంబంధం లేని గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులను తొలగించి హిందీ భాషకు సంబంధించిన విషయాలనే పొందుపర్చారని తెలిపారు. ఈ విషయమై గత ప్రభుత్వానికి అనేక మార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడ "టెట్" తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని, దీంతో హిందీ ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని హిందీ అభ్యర్థులు, ఉపాధ్యాయుల మానసిక క్షోభను దూరం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య పేరిట డాక్యుమెంటరీ ఫిలిం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ బ్యానర్ పై వనజీవి రామయ్య బయోపిక్ ను నిర్మిస్తున్నట్లు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఫౌండర్, నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్ డైరెక్టర్ వేముగంటి లు తెలిపారు. పద్మశ్రీ వన జీవి రామయ్య డాక్యుమెంటరీ ఫిలిం ను ప్రకృతి పరిరక్షణ కోసం వనజీవి రామయ్య చేసిన సేవలను ఫిలింలో చుపియబోతున్నామని వారు వెల్లడించారు. పకృతికి వనజీవి రామయ్య ఉన్న బంధాన్ని ఈ ఫిలింలో క చూపించనున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం షూటింగు ఖమ్మం జిల్లాలో వనజీవి రామయ్య డాక్యుమెంటరీ ఫిలిం చిత్రీకరణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. వంశీ రామయ్య బయోపిక్ లో ప్రముఖ హీరో బ్రహ్మజీ వనజీవి రామయ్య పాత్రను పోషిస్తున్నట్లు వారు తెలిపారు. మ్యూజిక్ బి.మోహన్, గేయ రచయిత ఘనమాది, కెమెరా రమణ లు ఉన్నారని తెలిపారు. ఈ బయోపిక్‌లో నటీనటులుగా బ్రహ్మజీ నాగరాణి, జ్యోగిని శ్యామల ప్రభావతి, సిద్ధిపేట తిరుపతి, డా. కళా రంగ, కేఎల్ఎం వెంకట్, పైడిపల్లి, చైతన్య వేణు గోపాల్, రవీంద్రనాథ్, నారాయణ గుడిటి చిన్నరావు సుభాష్, సింగర్ దివాకర్ లు నటిస్తున్నారని తెలిపారు.



## మహేష్ బ్యాంకు డైరెక్టర్ బోర్డు ఎన్నికలకు నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసిన గోవింద్ రాఠి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః డిసెంబర్,7న జరుగనున్న మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఎన్నికలకు బోర్డు డైరెక్టర్ పోస్ట్‌కోసం గోవింద్‌రాఠి జిల్లా కలెక్టరేట్‌లో తన నామినేషన్‌ను దాఖలు చేశారు.

## ముగిసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక రోజు నగర పర్యటన

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంపేట ఏయిర్ పోర్ట్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగర పర్యటన నిమిత్తం ఒక రోజు పర్యటన ముగిసిపోవడంతో శనివారంభారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనంగా వీడ్కోలు పలికారు .

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనంగా వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,రాష్ట్ర డి.జి.పి. శివధర్‌రెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు తదితరులు భారత రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# ప్రతిఘటన సాహిత్యం రావాలి!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్‌కుంజా కల్యాణి జ్వలిత జూపాక సుభద్ర రాపోలు సుదర్శన్ వేదిక పై ఉన్నారు.సమూహ యువజన సాహితోత్సవం ఉమెన్స్ కాలెజీ లో జరిగింది.రచనను ప్రతిఘటన రూపంలో రచయితలు రాస్తున్నారని స్వరూపారాణి పేర్కొన్నారు.జ్వలిత మాట్లాడుతూ జరుగు తున్న దాన్ని గట్టిగా చెప్పాలని అన్నారు.హంతకుడే సంతాప సభలు పెడుతున్నారని ఆమె అన్నారు.ద్వేషించిన వాడ్ని ప్రేమించడం కుదరదని అన్నారు.చర్చలకు పిలిచి ఏంకౌంటర్ చేస్రున్నసమాజంలొ ఉన్నామని ఆమె అన్నారు.వివక్షత ఎదుర్కొనేవారు సమూహంగా రావాలన్నారు.యువతే సమాజాన్ని చైతన్య పరిచేది అన్నారు.జూపాక సుభద్ర మాట్లాడుతూ మార్పును ప్రేమ పూర్వకంగా సాధించాలని బుద్దుడు చెప్పారని అన్నారు.లోకల్ సాహిత్యం రావాలాన్నారు.ప్రాబల్య ప్రాంగణాల కుట్రలను భగ్నం చేయాలని శత్రువును గుర్తించాలని అన్నారు.ప్రభంద యుగాల చరిత్ర కంటే భక్తి ఉద్యమం గొప్పదని అన్నారు.పురాణాల్లో మహిళల ఉదాత్త పాత్రలను ఆహ్వానించాలని కోరారు.తనను తాను తెలుసుకోవడమే గొప్ప ప్రతి ఘటన అన్నారు.కుంజ కల్యాణి మాట్లాడుతూ గిరిజన సమాజం వేరు అన్నారు.అడవిని ధ్వంసం చేసి నిర్వాసితులను చేస్తున్నారని అన్నారు.అన్యాయం ప్రతి చోటా జరుగుతుంది అన్నారు.భాష సంప్రదాయాలను ఫుడ్ ను కూడా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉత్పత్తి కులాలకు వృత్తులే సరిపోయిందని జ్వలిత అన్నారు. .మల్లేసాల సంకలనం లో చేతివృత్తి జీవన శైలి కదలను తీసుకువచ్చామన్నారు. మల్లె సాల అంటే పరికరాలు వాద్య పరికరాలు ఉండే గది. .అన్నారు.బీసీ కులాల కవిత్వం సిలబస్ లో ఉండాలని జ్వలిత అన్నారు.ఆత్మవిశ్వాసం తో పిల్లలు ఎదగాలని అన్నారు.గోడలు ఏ రూపం లో ఉన్నా కూలగొట్టాలని జూపాక సుభద్ర అన్నారు.అంటరాని కులాలుగా ఉన్నవారు సుప్రీంకోర్టు సీ జే గా ఎదిగినా దాడులు జరుగుతున్నాయని అన్నారు.

# కాంట్రాక్ట్ వ్యవస్థ అప్రజాస్వామీకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థ అప్రజాస్వామీకమని, తెలంగాణ వస్తే 12 యూనివర్సిటీలలోని కాంట్రాక్ట్ టీచర్స్ ను పర్మినెంట్ చేస్తామన్న హామీని పాలకులు నిలబెట్టుకోవాలని రిటైర్డ్ ప్రొఫెసర్, పౌర హక్కుల నేత హరగోపాల్ కోరారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, విద్యా కమిషన్ సభ్యుడు పిఎల్ విశ్వేశ్వరరావు, ట్రై కార్ చైర్మన్ బెల్యా నాయక్ లు హాజరై మాట్లాడారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. ఉద్యమాలు లేకుండా సమస్యలు పరిష్కారం కావని అన్నారు. వసతులు, శాలరీల్లో రెగ్యులర్ అధ్యాపకులతో పాటు కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం జరగాలని చెప్పారు. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సర్ లు సైతం వారి క్రమబద్ధీకరణలో ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. వీరి క్రమబద్ధీకరణలో ప్రైవేట్ విశ్వవిద్యాలయ యాజమాన్యం సైతం కుట్రలు వహిస్తున్నట్లుగా అభిప్రాయపడ్డారు. నూతన రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు పూర్వవైభవం వస్తుందని ఆశించినట్లు తెలిపారు. బారాస పాలనలో విద్యావ్యవస్థ తీవ్ర అన్యాయానికి గురైనట్లుగా సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్టుగా విద్య పెట్టే ఖర్చు పెట్టుబడి తప్ప , వ్యయం కాదని అన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ లు డాక్టర్ పరశురాం, డాక్టర్ ధర్మ తేజ, కో కన్వీనర్స్ పి రాందాస్ నాయక్, డాక్టర్ శేఖర్ రెడ్డి, సభ్యులు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కవిత, డాక్టర్ రామకృష్ణయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో సీతారే గోల్డ్ , డైమండ్స్ కొత్త షోరూమ్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సుచిత్ర కొంపల్లి ప్రాంతంలో ప్రీమియమ్ జ్యువెలరీ రిటైల్‌కు మరొక హెచ్చరికగా సీతారే గోల్డ్ , డైమండ్స్ తన రెండో షోరూమ్‌ను శనివారం ప్రారంభించింది. మెట్రో క్యాష్ అండ్ క్యారీ పక్కనే 8,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ షోరూమ్‌ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద గౌడ్ ప్రారంభించారు. సినీ నటి నిధి అగర్వాల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భారత్ సింహ రెడ్డి కూడా పాల్గొన్నారు. కొత్త షోరూమ్‌లో గోల్డ్, డైమండ్, అన్కట్, పోల్కి, జెమ్‌స్టోన్ జ్యువెలరీ విభాగాలను విస్తృతంగా ఏర్పాటు చేశారు. సంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక డిజైన్లతో సమ్మిళితం చేసిన ప్రత్యేక కలెక్షన్లు, శ్రేష్ఠమైన ఇంటీరియర్స్, విలాసవంతమైన వాతావరణం ఈ షోరూమ్ ప్రత్యేకతగా నిలిచాయి. ప్రతి గోల్డ్ ఆభరణం హాల్‌మార్క్‌తో, ప్రతి డైమండ్ జెమ్‌స్టోన్ కఠిన నాణ్యత ప్రమాణాలతో అందుబాటులో ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా సీతారే గోల్డ్ %ఆ% డైమండ్స్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. పోల్కి, జెమ్‌స్టోన్ జ్యువెలరీపై సమాన బరువు ఫ్రీ సిల్వర్, గోల్డ్ జ్యువెలరీపై ఫ్రీ ఇన్సూరెన్స్, లైఫ్‌టైమ్ ఫ్రీ మెయింటెనెన్స్, 22 క్యారెట్ గోల్డ్‌కి 100 శాతం ఎక్స్ఛేంజ్, అస్యూర్డ్ బై బ్యాక్‌తో పాటు వినియోగదారులకు 10,000 అదనపు డిస్కౌంట్ అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. (నియమాలు వర్తిస్తాయి) "కొంపల్లిలో మా కొత్త షోరూమ్ ప్రారంభం సీతారేకు మరో ముఖ్యమైన ముందడుగు. నైపుణ్యం, విశ్వసనీయత, ప్రీమియం సేవ మా ప్రధాన లక్ష్యం. ఈ ప్రాంత వినియోగదారులకు మరింత చేరువ కావడం సంతోషంగా ఉంది," అని సంస్థ మేనేజర్ అన్నారు. సీతారే గోల్డ్ ,డైమండ్స్ ప్రస్తుతం చందానగర్, కొంపల్లి రెండు బ్రాంచులతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# సందర్భాలు పునః ప్రారంభమవుతాయి : వేణుగోపాల్

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దేశం లోపలి యుద్ధాలు.. ఆదివాసీలపై విప్లవ వర్గాలపై దేశ పాలకులు యుద్ధం చేయడం దారుణం అన్నారు.దేశ సంపద కార్పోరేట్లకు అప్పగించడం కోసమే పాలక వర్గాలు దళారి పాత్ర పోషిస్తుందని అన్నారు.దేశ దేశ సంపన్న వర్గాలకు దేశ సంపదను దోచిపెట్టడానికి పాలక వర్గాలు మధ్య భారత అడవుల్లో ఆదివాశీలపై యుద్ధం చేస్తున్నాయని అన్నారు.యువత ఈ యుద్ధం గురించి తెలుసుకోవాలన్నారు.పిల్లలు రేపటి విప్లవాలకు ప్రతిరూపమనే సందేశం కవిత్వంలో వస్తుందన్నారువీక్షణం వేణుగోపాల్ ఈ ప్రసంగం సమూహ యువజన సాహితీ వేడుకలో జరిగింది.సందర్భాలను పునః ప్రారంభం చేస్తోంది కాలమని వేణుగోపాల్ అన్నారు.దేశం లోపలి యుద్ధం - పుస్తకం పై ఆయన స్పందించారు.



## సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుంది : ఆంజనేయులు

### వైష్ణవిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సూడాన్‌కు చెందిన 23 ఏళ్ల యువకుడుకి కస్టమ్-మేడ్ 3డి ఇంప్లాంట్‌తో దవడ ఫంక్షన్ పునరుద్ధరణ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతి నిధి: హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్, క్లిష్టమైన 'టెంపరో-మెండిబులర్ జాయింట్ అంకైలోసిస్' కేసును అత్యాధునిక 3డీ ప్రింటింగ్ సాంకేతికత వ్యక్తిగతీకరిం చిన శస్త్రచికిత్సా ప్రణాళికతో విజయవంతంగా నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా నోరు తెరవలేక, ఆహారం తీసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సూడాన్‌కు చెందిన 23 ఏళ్ల యువకుడు, మహమ్మద్ అహ్మద్ అలీ, ఈ అరుదైన శస్త్రచికిత్స అనం తరం తిరిగి సాధా రణ దవడ కదలికను పునరుద్ధరించుకోగలిగాడు. అంకైలోసిస్' అనేది దవడ ఎముక (మాండిబుల్) తల ఎముక (స్కల్ బేస్)తో పూర్తిగా అతుక్కుపోయే (ఎముకల కలయి) అరుదైన పరిస్థితి. దీనివల్ల దవడ కీలు చలనం పూర్తిగా నిలిచిపోయి, రోగి నోరు తెరవడం, మాట్లాడటం, తినడం వంటి ప్రాథమిక విధులను నిర్వర్తించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్లిష్టమైన ప్రక్రియను మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ, డెంటిస్ట్రీ, మెక్సిలో ఫేషియల్ సర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెంట్, హెడ్ డా. శరత్ బాబు సి., సీనియర్ మెక్సిలోఫేషియల్ సర్జన్ డా. నవీన్ కొక్కుల నాయకత్వంలోని నిపుణుల వైద్య బృందం రోగి యొక్క ముఖ నిర్మాణం, శరీర నిర్మాణ శాస్త్రానికి అత్యంత కచ్చితంగా సరిపోయే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన (కస్టమ్-మేడ్) 3డి ప్రింటెడ్ ప్రోస్థసిస్ను ఉపయోగించింది. ఫ్యూజ్ అయిన దవడ కీలును అత్యంత జాగ్రత్తగా పూర్తిగా తొలగించి, దాని స్థానంలో ఈ ఆధునిక 3%ఆ% ఇంప్లాంట్‌తో పూర్తి దవడ కీలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. సాంప్రదాయ పద్ధతిలో చేసే ఇటువంటి క్లిష్టమైన మెక్సిలోఫేషియల్ శస్త్రచికిత్సల్లో ముఖ నరాలు దెబ్బతినే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే, డిజిటల్ ప్లానింగ్ అడ్వాన్స్‌డ్ సర్జికల్ గైడెన్స్ టెక్నిక్‌లను ఉపయోగించడం ద్వారా అత్యంత కచ్చితత్వం సాధిం చారు. డా. శరత్ బాబు సి. ఈ విజయాన్ని గురించి వివరిస్తూ, "అతుక్కుపోయిన కీలును సున్నితంగా వేరు చేసి, రోగి సహజ దవడ కదలికలను అనుకరించేలా ఈ కస్టమ్ ఇంప్లాంట్‌ను జాగ్రత్తగా అమర్చాము. ముఖ నరాలకు ఎలాంటి హాని జరగకుండా ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం ఈ శస్త్రచికిత్సలో మాకు లభించిన అతి పెద్ద విజయం. ఆపరేషన్ జరిగిన కొద్ది రోజుల్లోనే రోగి నోరు తెరవగలగడం, ఆహారం తీసుకోగలగడం జరిగిందని తెలిపారు.ఈ అసాధారణ విజయం, క్లిష్టమైన దవడ, ముఖ సమస్యలకు పరిష్కారంగా 3డి ప్రింటింగ్ టెక్నాలజీ, వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళికలు జాయింట్ రిప్లేస్‌మెంట్స్ యొక్క విస్తృత సామర్థ్యాన్ని భవిష్యత్తు అవకాశాలను నొక్కి చెబుతోంది.

# ధర్నా!!




కార్మిక చట్టాల సంస్కరణలపై బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాల అమలు మొదలవడం పై -సీ ఐ టీ యు/ సి పి యం నేతలు కార్య కర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో ఈ ధర్నా జరిగింది.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ రావాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానించిన.. పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు

- నవంబర్ 25 నుంచి 28 వరకు హైటెక్స్‌లో,
- ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్ ను నవంబర్ 25 నుంచి మూడు రోజులపాటు హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఎగ్జిబిషన్ కు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు దారితీస్తూ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో ను "వన్ నేషన్ వన్ ఎక్స్పో" అనే దూరదృష్టి ఉన్న థీమ్ కింద నిర్వహిస్తున్నట్లు తెలిపారు .నోవోటెల్ లో నాలెడ్జ్ డే తో ఈ ఈవెంట్ ప్రారంభమవుతుందని అన్నారు. ఇందులో 1,500కి పైగా ప్రతినిధులు, 7కు పైగా అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారు,సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్ , పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉంది అని అన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10శాతం వృద్ధి చెందుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ, పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని అన్నారు. వికసిత్ భారత్ దిశగా, భారత పౌల్ట్రీ రంగం గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలనే సంకల్పంతో ఐపీఇఎంఏ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్స్, 40,000కుపైగా సందర్శకులు పాల్గొంటారని తెలిపారు. 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక ఎగ్జిబిషన్ స్పేస్‌లో బ్రీడింగ్, హాచరీ ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ వంటి తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, పౌల్ట్రీ ఇండియా ట్రెజరర్ శ్రీకాంత్, చక్రధర్ రావు, వెంకటేశ్వర హ్యాచరీస్ జీ ఎం కె. జి. ఆనంద్, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, జీ కే మురళి పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రివద్ద రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ.....



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: టి.ఎన్.జి.వోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ముజీబ్ హుస్సేనీ,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ అసదుద్దీన్,ట్రస్ట్ కోశాధికారితో శనివారం రెడ్‌హిల్స్ లోని ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహకులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దివంగత తల్లిదండ్రులు అసదుద్దీన్,అన్వరున్నీసాల జ్ఞాపకార్థం నెలకొల్పిన ఈ ట్రస్ట్ ద్వారా ప్రతి శనివారం లేదా వారంలో ఒక రోజు నిరంతరాయంగా ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కురాడి శ్రీనివాస్,కె. ఆర్.రాజ్‌కుమార్, చంద్రశేఖర్,తూంకుంట రాజు,రాజ్‌కుమార్,వహీద్, తదితరులు పాల్గొన్నారు.

# రచయిత రమాకాంత్ రావినూతులకు ఏసియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం

## కే.టి.ఆర్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న రమాకాంత్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పుస్తక రచయిత రమాకాంత్ రావినూతుల రచించిన పవర్ ప్లే పుస్తకానికి ఏసియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం వచ్చింది. ఎమ్మెల్యేలు కే.టి.ఆర్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ల చేతుల మీదుగా రమాకాంత్ శనివారం పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత రమాకాంత్ మాట్లాడుతూ వ్యూహంపై తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో వరుసగా 16 పుస్తకాలు రచించిన భారతదేశంలో తొలి రచయితగా నాకు ఈ గౌరవం లభించిందన్నారు. రాజకీయ కమ్యూనికేషన్, నాయకత్వ అభివృద్ధి, స్ట్రాటెజిక్ క్యాంపైనింగ్ వంటి కీలక రంగాల్లో సుదీర్ఘ పరిశోధన, ప్రాక్టికల్ అనుభవంతో రూపొందిన ఈ పుస్తకాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారం ఆధారిత వ్యూహాల ప్రాముఖ్యతను ముందుకు తెచ్చాయన్నారు. ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. డేటా ఆధారిత రాజకీయ వ్యూహాలపై మరిన్ని పరిశోధనలు, పుస్తకాలు, శిక్షణా కార్యక్రమాల ద్వారా ప్రజలకు, నాయకులకు ఉపయోగపడే పనిని కొనసాగిస్తానని రమాకాంత్ రావినూతుల తెలిపారు.

# 25న జరిగే పెన్షనర్ల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పెన్షనర్ల పట్ల కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఈనెల 25న సుందరయ్య కళానిలయంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు వారు హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో అసోసియేషన్ కన్వీనర్ ఎం జనార్ధన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పి శివలింగం, ప్రధాన కార్యదర్శి టి బాలగంగాధర్ రావు, జనరల్ సెక్రెటరీ స్వరాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, ఏఎస్ ప్రకాష్ రావులు మీడియాతో మాట్లాడారు. పెన్షనర్లు, వృద్ధుల పట్ల అగౌరవంగా, అమానుషంగా ప్రవర్తించడం అనేది ప్రభుత్వాలకు అలవాటుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 85 లక్షల ఈపిఎస్ పెన్షనర్లలో కేవలం రూ.1000 అంతకు తక్కువ పెన్షన్తో 37 లక్షల మంది జీవితాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తమ కనీస పెన్షన్ తొమ్మిది వేలకు పెంచాలని అనేక సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 90 రోజుల లోపు కనీస పెన్షన్ రూ .3000 కు పెంచుతామని ఎన్డీఏ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలిపారు. పిఎఫ్ నిధులపై వచ్చిన వడ్డీలో కేవలం 25 శాతం మాత్రమే పెన్షన్లకు ఖర్చు పెడుతున్నట్లుగా చెప్పారు. సిపిఎస్ రద్దుకై ఉద్యోగులు ఆందోళన చేస్తున్న పెడచెవున పెడుతున్నారని ఆందోళన చెందారు. జీవితానికి భద్రత కల్పించే పెన్షన్ హక్కును కాపాడుకోవడానికి పెన్షనర్లందర్నీ ఐక్యం చేసే వేదికగా టాప్రా సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. దీనికోసం నిర్వహించే పెన్షనర్ల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



## డిశంబర్ 7 న శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి వారిచే ఉచిత వివాహ పరిచయ వేదిక

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసేవా నిరతి వైభవ ప్రాభవాల ఔన్నత్యాన్ని చాటుతూ మధ్యతరగతి చాత్తాద శ్రీ వైష్ణవ కమ్యూనిటీ భగవద్ బంధువులకు సేవలందించడానికి 2023లో శ్రీ చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి శ్రీ కారం చుట్టింది. గత రెండు సంవత్సరాలుగా వివిధ విపత్తులలో అసహాయులకు ఆపన్న హస్తంగా నిలుస్తూ పవిత్రమైన పెళ్ళిళ్ల కుదిర్చే ప్రక్రియను వ్యాపారంగా మలుచుకున్న వారి బారిన పడకుండా అవివాహిత యువతీ యువకులకు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ వేదిక వారదిగా నాలుగు విడుతలు ఉచిత వివాహ పరిచయ వేదికల నిర్వాహణ ద్వారా సుమారు 110 జంటలకు మూడు ముళ్ల బంధంతో ఏకం చేసి 220 కుటుంబాలను వియ్యాల బంధంతో ఒకటి చేసి చారిత్రక నేపథ్యాన్ని సృజించిందనడంలో అతిశయక్తి లేదు. శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి విశిష్టమైన సేవా కార్యక్రమాల ప్రాశస్త్యాన్ని ఆకళింపు చేసుకున్న ఉభయ తెలుగు రాష్ట్రాలు, రాష్ట్రేతర భగవద్ బంధువులు అందిస్తున్న స్ఫూర్తి దాయక సౌజన్య సహకారాలతో నాలుగు ఉచిత వివాహ పరిచయ వేదికల కార్యక్రమాలను అనాహ్యమైన రీతిలో విజయవంతంగా నిర్వహించడమే కాక ఈ వేదిక ద్వారా వివిధ రాష్ట్రాల భగవద్ బంధువులను సంఘటితపరిచే సదవకాశం మాకు లభించిడం మహద్భాగ్యంగా భావిస్తున్నామని శ్రీ వేంకటేశ్వర చాత్తాద సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. సేవా సమితి ప్రణాళిక లో భాగంగా 5వ ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని డిశంబర్ 7వ తదీన ఆదివారం ఉదయం 9 గంటలకు బాబు జగ్జీవన్‌రామ్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు, రాష్ట్రేతర భగవద్ బంధువులు వివాహం కావాల్సిన వారి పిల్లలను విధిగా వెంట తీసుకొని, ఆత్మీయ శ్రేయోభిలాషులతో అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 944098 0592, 9949665622, 9346327415 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని ఈ సందర్భంగా వారు వివరించారు.

# దేశ సంస్కృతిని ప్రతిబింబిచాలి

## • ప్రముఖ సంగీత విద్వాంసులు కలైమామణి • ముగిసిన అఖిల భారత సంగీత నృత్య పోటీలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22: దేశ సంస్కృతిని ప్రతిబింబి%శీ%చే నృత్య, సంగీత రీతులలో యువ కళాకారులను ప్రోత్సహిస్తూ.. సాంస్కృతిక రంగం ద్వారా జాతీయ సమైక్యతకు కృషి చేస్తున్న నవ్య నాటక సమితి కళారంగ సేవ అపూర్వమని ప్రముఖ సంగీత విద్వాంసులు కలైమామణి బ్రహ్మశ్రీ తాడేపల్లి లోకనాథ శర్మ ( చెన్నై) అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో రాష్ట్ర భాషా సంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న 50వ అఖిల భారత సంగీత నృత్య పోటీల చివరి రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ.. కృషి సాధనలతోనే కళలు సహకారమవుతాయని తెలిపారు. సమితి ప్రతినిధి సింగరాజు లక్ష్మి మాట్లాడుతూ.. ఈ పోటీలలో పాల్గొనే యువకళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి లభించిన ఒక అపూర్వ అవకాశంగా భావించాలని కొరారు. ఈ సందర్భంగా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ భరతనాట్య గురువులు డాక్టర్ సత్యనేమాని, అర్చిస్మతి, శ్యామల శ్రీనివాస్, శుభ ఆనంద్ లను సమితి పక్షాన సత్కరించారు. సంస్థ సమన్వయ సంఘం అధ్యక్షురాలు నిష్టల సుధామాల సభకు స్వాగతం పలికిన కార్యక్రమంలో సమితి అధ్యక్షులు వేమరాజు విజయ కుమార్, ఆర్.ఎస్. సుధారాణి, యు. హెచ్. సత్యవాణి, నృత్య గురువు డాక్టర్ ఇందిరా హేమ పాల్గొన్నారు. సభకు ముందు భరతనాట్యం జూనియర్ విభాగంలో పోటీలను నిర్వహించారు.

## నవంబర్ 23న మాలల రణభేరి మహాసభకు తరలిరండి

### మాల మహానాడు రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనవంబర్ 23వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో జరుగనున్న మాలల రణభేరి మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు చేపూరి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యతో కలిసి ఆయన స్టేడియం గ్రౌండ్‌ను పరిశీలించారు. ఎస్సీ వర్గీకరణతో పాటు రోస్టర్ పాయింట్ల కేటాయింపు వల్ల మాలలతో పాటు మరో 25 కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా లక్షలాదిగా మాలలు తరలివచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఈసందర్భంగా శంకర్ తెలిపారు. మాల బిడ్డలకు విద్యా, ఉద్యోగాల్లో అవకాశాల కోసం, ఉద్యోగుల ప్రమోషన్లలో అవకాశాల కోసం, రోస్టర్‌పాయింట్లును సవరింపచేసుకోవాలని అందుకు ప్రతి మాల నవంబర్ 23న సరూర్‌నగర్ స్టేడియంకు తరలివచ్చి రణభేరి మోగించాలని ఆయన పిలుపునిచ్చారు.



చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ అధ్వర్యం లో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయసేనారెడ్డి గారు మరియు మాజీ కాలనీ అధ్యక్షులు గోగిరెడ్డి అంజిరెడ్డి మరియు మద్ది కర్ణాకర్ రెడ్డి గోగు శేఖర్ రెడ్డి కొండల్ రెడ్డి పురుషోత్తం రెడ్డి గారు రూ షేందర్ ముది రాజ్ విక్రం రాజు రాజేష్ యాదవ్,ముడుపు రాజిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్.....**

# అనాధ పిల్లలకు కృష్ణ గోపాల్ సేవా సమితి అల్పాహారం వితరణ .



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా కృష్ణ గోపాల్ సేవా సమితి వారు శనివారం సరూర్‌నగర్‌లోని అనాధ పిల్లలకు అల్పాహారం వితరణ చేశారు. తమ సమితి ఆధ్వర్యంలో అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలలో అన్నదానాలు, దుప్పట్ల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ రోజు అల్పాహారం కార్యక్రమం చేపట్టామని సేవా సమితి అధ్యక్షుడు కపిల్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, సెక్రటరీ సచిన్ అగర్వాల్‌లు తెలిపారు. కార్యక్రమంలో మనోజ్‌గుప్తా, కుష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బోర్డు డైరెక్టర్ల ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగింపు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహేష్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగింపులో భాగంగా 48 మంది నుంచి 66 నామినేషన్లను స్వీకరించడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్లు స్వీకరించామని, శనివారం రోజున 12 మంది అభ్యర్థులు 14 సెట్ల నామినేషన్లు వేయడం జరిగిందని,ఈ రోజుతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిందన్నారు. చివరి రోజువరకు మొత్తం 48 మంది అభ్యర్థులు 66 సెట్లు నామినేషన్లు వచ్చాయన్నారు. ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో డి.ఆర్.ఓ. వెంకటాచారి, స్పెల్ ఏగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి, లా ఆఫీసర్ శ్రీధర్, డి.సి.ఓ. ప్రసన్న,మహేష్ బ్యాంక్ అధికారి అరవింద్,జిల్లా కో–ఆపరేటివ్ అధికారులు సుమలత,ఎం.డి. అజ్వార్ యాఖుబ్,బ్యాంక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరా

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి. గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ , కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 55 మంది లబ్ధిదారులకు రూ.55,06,380 లక్షల ఆర్థిక సహాయాన్ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు తో కలిసి లబ్ధిదారులకు చెక్కుల రూపేణా గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం 55 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నిరుపేదల అడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, మారేళ్ల శ్రీనివాస్, శివరాజు గౌడ్, మోజేశ్, చిరుమర్తి రాజు, మున్నా, బసంత్ రాజు, గోపాల్, లింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# డిసెంబర్ 3, 4 తేదీలలో మహా కిసాన్ మేళా

## ప్రకృతి వ్యవసాయమే లక్ష్యంగా యువత ముందుకు రావాలి..




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయంపై తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యవసాయదారులకు అవగాహన కల్పించే నిమిత్తం డిసెంబర్ 3 4 తేదీలలో నగరంలో మహా కిసాన్ మేళా ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఏం ఎస్ రెడ్డి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఏషియన్ పి జి పి ఆర్, ఐ సి ఏ ఆర్, ఎక్రీట్ సంస్థల సహకారంతో నిర్వహిం చనున్న మహా కిసాన్ మేళా కరపత్రాన్ని డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, అన ంత మోహన్, మాధవి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనహ శాంతి వనంలో రెండు రోజులపాటు కొనసాగే మేళా ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ నిపుణులు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. సుమారు మూడు వేల మంది రైతులు ఇందులో పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ సందర్భంగా అవార్డులను ప్రధానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, కె ఆర్ కే రెడ్డి, జీవి సుబ్బారెడ్డి, ప్రొఫెసర్ హమీద బి, కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐ బొమ్మ రవికి పోలీసులు రక్షణ కల్పించాలి

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఫ్రాన్స్‌లో స్థిరపడి, ఓటిటి కంటెంట్ నిమిషాల వ్యవధిలో పైరసీ చేసి తన సెల్‌లో అప్లోడ్ చేస్తున్న ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ రక్షణ కల్పించాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్ శ్రీనివాస్ కోరారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఒక వ్యక్తిని చంపే హక్కు ఎవరికి లేదని, సినిమాలకు చెందిన కొంతమంది ఇమ్మడి రవిని ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసుల ముందు మొరపెట్టుకోవడం తో అతని ప్రాణానికి రక్షణ ఉండదనే అనుమానం వ్యక్తం అవుతుందని, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఎన్‌కౌంటర్లకు, హత్యలకు వ్యతిరేకమన్నారు. **420 కేసు పెట్టడం తప్పు కాదు ..** భారతీయ శిక్షాస్మృతి కింద తప్పు చేసిన వారిపై కేసు పెట్టడం తప్పు కాదని రవి అసలు చేసింది తప్పా, ఒప్పా అని అడిగితే మెజార్టీ ప్రజలు రవికే సపోర్ట్ చేస్తారని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. చట్టం దృష్టిలో అతను చేసింది తప్పే అన్నారు. **రవి టాలెంట్‌ను పోలీస్ శాఖ – ఇంటలిజెన్స్ శాఖ ఉపయోగించుకోవాలి ...** ఒక పేద మధ్య తరగతి కుటుంబం సినిమా హాల్లోకి వెళ్లి సినిమా చూడాలి అంటే తక్కువలో తక్కువ వేయి రూపాయలు నుండి 15 వందల వరకు ఖర్చు చేయాల్సి వసుతదని, హీరోలకు, హీరోయిన్‌లకు కోట్ల, కోట్ల రెమ్యూనిరేషన్ ఇచ్చి అది కూడా సినిమా బడ్జెట్‌లో కలిపేసి మాసినిమాకి అంత ఖర్చు చేశాం, ఇంత ఖర్చు చేశాం అని ఉన్న రేటు చాలదన్నట్లు టికెట్ రేటు పెంచమని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసి ప్రజలకు సినిమాని ఇంకా దూరం చేస్తున్నది సినిమా వారేనని శ్రీనివాస్ పేర్కొన్నారు. అయితే రవి సినిమాలను ఇలా వినోదం కోసం చేస్తున్నాడా, లేక అతని టాలెంట్ చూపిద్దామని చేస్తున్నాడా ఇంకేమైన కారణాల చేత పైరసీ చేస్తున్నాడా అనేది పక్కన పెడితే అతని టాలెంట్‌ను కనుక మన పోలీస్ శాఖ, ఇంటిలెజెన్స్ శాఖ వారు ఉపయోగించుకుంటే అది చాలా వరకు అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు ఉపయోగపడతాయని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆలోచిస్తుందని సినిమా వాళ్లు కోరినట్లు రవిని ఎన్‌కౌంటర్ చేసే కంటే అతని టాలెంట్‌ను వినియోగించుకునేందుకు అతనికి రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వేడుకుంటుందని శ్రీనివాస్ కోరారు.

# భక్తి గీతాలు



శ్రీ సాయి కృష్ణ మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో భక్తి సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది.వెంకటా చల నిలయం వైకుంట పురవాసం– శీర్షికన ఈ వేడుక జరిగింది.శ్రీదేవి మామిడాల సంగీత టీచర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఎం. బసవ రాజ్యం సంస్థ అధ్యక్షురాలు పాల్గొన్నారు.మంగరాజు రుక్మిణి యం.పి.లక్ష్మి గోవింద లక్ష్మి పేరి అన్న పూర్ణ అరుణ వాణి భాస్కర్ మాలతి అనురాధ కృష్ణమోహన్ వేణుగోపాల్ సీతా రామారావు ప్రసాదరావు – పాటలు పాల్గొన్నారు.పాటలు పాడారు.

**: ముషీరాబాద్ౕమేజర్ న్యూస్**

# కాంగ్రెస్ పార్టీని బీసీలు క్షమించరు

**అమరవీరుల స్తూపం వద్ద ఆందోళన**

**జీవోలతో బీసీల గొంతు కోశారు**

**42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నేతల ఆగ్రహం**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రెండు సంవత్సరాలుగా జీవోలు,ఆర్డినెన్స్, అసెంబ్లీ తీర్మానాల పేరుతో కాలయాపన చేసి, చివరికి జీవోల పేరుతో మరోసారి బీసీల గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మమని 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం కాకుండా పార్టీ ప్రకారమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.చివరగా జీవో 46పేరుతో ఎన్నికలకు వెళ్లడం జీవోలతో బీసీలను వంచించడమే అవుతుందని విమర్శించారు.చట్టబద్ధత లేకుండా గ్రామ పంచాయతీలకు ఎన్నికలను జరపాలని, పార్టీ పరంగా 42 శాతం బీసీలకు కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లుగా వెల్లడించారు. దీనికి నిరసనగా శనివారం 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం, గన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావులు ఫోరం అధ్యక్షులు,మాజీ ఐఎఎస్ చిరంజీవులు ,రాష్ట్ర కన్వీనర్ లు అయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్ లతో కలసి బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ మాట్లాడారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ ప్రజాప్రతితులు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు%ి%రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి ఐక్య సంఘటనగా ఉద్యమిస్తామని బీసీలకు పిలుపునిచ్చారు%ి%బీసీలు బిక్షగాళ్ళు కాదని కాంగ్రెస్ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు%ి%ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్ దుర్గయ్య గౌడ్,బోయ గోపి ,బైరుశేఖర్ గంగపుత్ర, ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, పాలకూరి అశోక్, అవ్వారు వేణు, చెన్న శ్రీకాంత్ నేత, దామోదర్ గౌడ్,ఎర్రమాదు వెంకన్న నేత, లింగేశ్ యాదవ్, మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# దేవాలయాలలో జిఎస్టి రద్దు చేయాలి : వీ.హెచ్.పి.

- హిందువుల భక్తిని భారంగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- దేవుడికి అభిషేకాలు, అర్చనలు చేయాలన్నా తప్పని పన్నుల విధింపు..!
- తీర్థ ప్రసాదాలను కూడా వదలని పన్నులు..!
- కప్పం కట్టనిదే గుడిమెట్లు ఎక్కి పరిస్థితి కరువు
- తీవ్ర ఆగ్రహంలో హిందూ సమాజం



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలను దర్శించి, పూజలు చేయాలంటే కప్పం కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముక్ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర సహ కార్యదర్శి చింతల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ హిందూ దేవాలయాలలో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించాలంటే.. అందుకు తప్పనిసరిగా ప్రభుత్వానికి పన్ను చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడటం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం వారు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. యాదగిరిగుట్ట,వేములవాడ, భద్రాచలం, ఏడుపాయలు.. ఇలా ప్రముఖ దేవాలయాలలో తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్న కూడా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నులు సమర్పించుకోవాల్సిన దౌర్భాగ్య స్థితి నెలకున్నదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు పవిత్రమైన పూజలు చేయాలంటే జీఎస్టీ రూపంలో 10 శాతం పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడటం విచారకరమన్నారు. ఇతరులు హజ్ యాత్రకు వెళ్లాలన్నా.. లేక జెరూసాలెంకు వెళ్లాలన్న కూడా రాయితీల మీద రాయితీలు ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. హిందువుల దేవాలయాల విషయానికి వస్తే పూజలు చేసుకోవడానికి కూడా పన్నులు విధిస్తున్న పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. దేవాలయాల నుంచి వచ్చే లాభాలు అన్నింటిని ప్రభుత్వం తన ఖజానాలో నింపుకొని హిందువుల మీద తీరని ఆర్థిక భారం మోపుతోందని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆరోపించారు. ప్రత్యేక దర్శనాలు, అర్చనలు, తీర్థ ప్రసాదాలకు అన్నింటిపై కూడా జీఎస్టీ వసూలు చేస్తూ.. భక్తి ముసుగులో వ్యాపారం చేస్తోందని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. భక్తులకు పలు విధాలా సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం..అడుగడుగునా పన్నులు విధిస్తూ భక్తిని భారంగా చేస్తోందని దుయ్యబడ్డారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దేవాలయాలను జిఎస్టి పన్నుల నుంచి విముక్తి కలిగించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. అన్ని మతాలు సమానమే అంటూ సెక్యులరిజం జపం చేస్తున్న ప్రభుత్వాలు.. హిందువులపైనే జీఎస్టీ రూపంలో పన్నులు విధించడం తగదని హెచ్చరించారు. గతంలో బొట్టు పెడితే.. జుట్టు పెంచితే పన్ను విధించిన మొగలాయిల రాజ్యం మళ్లీ నేడు కనిపిస్తోందని నాటి హిందూ వ్యతిరేక పాలనను గుర్తు చేశారు. హిందువుగా జీవించాలంటే జిజియా పన్ను వసూలు చేసిన చరిత్ర మనం పుస్తకాల్లో చదివామని, అయితే నేడు మళ్లీ మన రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న పన్నులు నాటి రోజులను గుర్తు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ తీరును ప్రతి హిందువు తప్పుపడుతున్నారని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దేవాలయాలలో జిఎస్టి పేరుతో వసూలు చేస్తున్న పన్నులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.


# భూభారతి పేరుతో జరుగుతున్న భూ దోపిడీని అడ్డుకుంటాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భూభారతి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రిపబ్లిక్ ఎం పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. 20 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాబోతున్నాయని అన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏపీ తెలంగాణ ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్, శ్రీనివాస్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్డ్ భూములకు యాజమాన్యం, నీటి వసతి, క్రయవిక్రయాలకు అనుమతి కల్పించాలని కోరారు. కాళేశ్వరం పేరిట కమీషన్ వేసిన ముఖ్యమంత్రి .. పేదల భూములపై కమిషన్ ఎందుకు వేయడని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల కోట్ల భూ కుంభకోణానికి తెరలేపినట్లు చెప్పారు. భూభారతి పేరిట భూదందాలకు రాష్ట్రంలో పాల్పడుతున్నట్లుగా వివరించారు. 33 జిల్లాలలో తిరిగి అసైన్డ్ భూముల రక్షణకై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ భూధందాను ఆపకుంటే లోకల్ బాడీ ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థ ఎలక్షన్ లో 15 పార్టీల భాగస్వామ్యంతో బహుజన కూటమి తరపున పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పార్టీలపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లుగా చెప్పారు. 50 శాతం సీలింగ్ ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కేసుల్లో ఇంప్లిఎడ్ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అసైన్డ్ భూముల పరిరక్షణ కమిటీ కన్వీనర్ గా బాబును నియమిస్తూ, నియామక పత్రం ఆయన అందజేశారు.

# ఉద్యమస్ఫూర్తిగా నిలిచిన తెలంగాణ బిడ్డ అందెశ్రీ

- కోహినూర్ వజ్రంలా అందెశ్రీ
- అందెశ్రీ స్మృతి వనం ఏర్పాటు
- రవీంద్రభారతిలో అందెశ్రీ సంస్మరణలో సీఎం రేవంత్ రెడ్డి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22: జయ జయ హే తెలంగాణ పాటను రాష్ట్ర అధికార గీతంగా అందించి పోరాటా స్ఫూర్తిని నింపిన సహజ కవి అందెశ్రీ అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అందెశ్రీ సంస్మరణ సభ రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొని ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరరావు, అందెశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందెశ్రీ తనకు అత్యంత అప్తుడని తన మనసుకు దగ్గరి వాడని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని ఎంత అమాయకంగా కనిపించినా అవసరమైనప్పుడు పోరాట పటిమను ప్రదర్శిస్తుందని స్పష్టం చేశారు. రాచరికం, ఆధిపత్యం హద్దు మీరినప్పుడు కవులు, కళాకారులు తమ గొంగడి దుమ్ము దులిపి పోరాటంలోకి దూకారని తెలిపారు. నిజాంకు వ్యతిరేకంగా బండి యాదగిరి బండెనక బండి కట్టి అని గళం విప్పితే సర్కార్ పీఠం కదిలిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమైక్యవాదాలకు వ్యతిరేకంగా గద్దర్ , గూడా అంజన్న, అందెశ్రీ, గోరేటి వెంకన్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. బడి మొహం ఎరుగని అందెశ్రీ జయ, జయ, హే తెలంగాణ పాట రాసి స్ఫూర్తిని నింపారన్నారు. తెలంగాణలో స్ఫూర్తిని నింపిన కవులు, కళాకారుల గానం తెలంగాణలో వినిపించకుండా గత పాలకులు కుట్ర చేశారని వండిపడ్డారు. పెన్నులపైన మన్ను కప్పితే గన్నులై మొలకెత్తుతాయని , గడీలను కూల్చుతాని అందె శ్రీ నిరూపించారన్నారు. నేడు తెలంగాణ నాలుగుకోట్ల ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటను నిత్యం పాడుకుంటున్నారని తెలిపారు. అందె శ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం తన బాధ్యత అని వివరించారు. తెలంగాణలో ప్రజా పాలన రావాలని గద్దర్,అందెశ్రీ కోరుకున్నారన్నారు. అందె శ్రీ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించామని అందె శ్రీ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఆయన రచించిన పుస్తకం నిప్పుల వాగును ప్రతి గ్రంథాలయంలో ఉండేలా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది కవులకు 300 గజాల ఇంటి స్థలంలో భారత్ ఫ్యూచర్ సీటీలో వారికి ఇంటిని నిర్మించి ఇస్తామని హామీచ్చారు. దేశంలో వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. వర్గీకరణ అమలు వల్ల దళితుల్లో అత్యంత వెనుకబడిన వాళ్లు డాక్టర్లు అవుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో నలుగురు దళితులు మంత్రులుగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కవులు ఎంత మంది ఉన్నా తెలంగాణ చరిత్రలో అందెశ్రీ ఒక కోహినూర్ వజ్రంలా నిలిచిపోతారన్నారు . కార్యక్రమంలో కవులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ఆర్టీసీ డిపో 1 లో డ్రైవర్గా పనిచేస్తున్న ఎన్ఎస్ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో డిపో వన్ ఉద్యోగులంతా కలిసి రూ.1,10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయ్ మాట్లాడతూ మృతి చెందిన ఎన్ఎస్ చారి కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గత నెలలో ఆరోగ్యం క్షీణించి మృతి చెందాడు. అతడికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డిపోలోనే ఉద్యోగులంతా కలిసి ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, శ్రీనివాస్, మైస నరేష్, మైపాల్, సతీష్, వెంకటయ్య, వెంకటేష్, ఉదయ్ శ్రీ, కరుణ, ఎంఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటీ కేర్ షాప్ ప్రారంభం

## చిన్నతనంలో వ్యాపార ఆలోచన రావడం హర్షణీయం – నవీన్ యాదవ్



ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. తమ కుటుంబ పెద్దలు చేస్తున్న వ్యాపారంలో శ్రద్ధ వహించి చిన్న తనంలోనే షాప్ ఏర్పాటు చేసుకుంటున్న యువతీయువకలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు వీ.నవీన్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బోరబండ కూడలిలో మహమ్మద్ అఫ్రోజ్ కూతురు అర్షిన్ ఏర్పాటు చేసిన అర్షిన్ బ్యూటీ కేర్ షాప్‌ను స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి నవీన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ తమ పిల్లలకు చదువుతో పాటు వ్యాపారంలో ఉన్న శ్రద్ధను గ్రహించి వారికి అండగా నిలుస్తున్న అర్షిన్ తండ్రి మహమ్మద్ అఫ్రోజ్ అభినందనీయుడు అని పేర్కొన్నారు. వ్యాపారంలో మీరు వేసిన ముందడుగులో మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థితిలో నిలువాలని అర్షిన్‌ను ఆశీర్వదించారు. షాప్ యజమాని మహమ్మద్ అఫ్రోజ్ మాట్లాడుతూ మా విన్నపాన్ని గౌరవిస్తు ప్రారంభోత్సవానికి విచ్చేసిన నవీన్ యాదవ్‌ను చూస్తుంటే ప్రజా నాయకులు పీజేఆర్ గుర్తుకు వస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తు ఆహుతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేస్–3 లో నూతన సీ.సీ.రోడ్డు పనులను శనివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత, కె.కె.ఎల్.గౌడ్, ఆనంద్ యాదవ్, అనిల్ కుమార్, చంద్రారెడ్డి, కుమార్, బాలరాజు గౌడ్, సురేష్, కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. శనివారం కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 55 మంది లబ్ధిదారులకు రూ.55,06,380 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి లబ్ధిదారులకు చెక్కుల రూపేణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డలకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల ఆడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదన్నారు. పేదింటి వారి ఇండ్లలో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, మారేళ్ల శ్రీనివాస్, శివరాజు గౌడ్, మోజేశ్, చిరుమర్తి రాజు, మున్నా, బసంత్ రాజు, గోపాల్, లింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానాల వెల్లువ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కి వివిధ శుభకార్యాలలో పాల్గొనాలని పలు ఆహ్వానాలు వెలువత్తాయి. శనివారం వారి నివాసంలో పలువురు నియోజకవర్గం ప్రజలు కలిసి వివాహాది శుభాకార్యాల ఆహ్వానాలను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ అభిమాని నూతనంగా తీసుకున్న కార్ ని నడిపిన అనంతరం వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి చేరుకున్నప్పుడే విద్య నేర్పిన గురువులకు గుర్తింపు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద అన్నారు. శనివారం 128 చింతల్ డివిజన్ ఐడిపిఎల్ చౌరస్తాలోని నవజ్యోతి హై స్కూల్ నందు పూర్వ విద్యార్థుల (1985-2015) సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన అలుమ్ని నీట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులు పాఠశాలల ఉపాధ్యాయులు, వారికి ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు వారి, వారి రంగాలలో గల విషయ పరిజ్ఞానాన్ని మార్పిడి ద్వారా ఇతరులతో పంచుకొని అభివృద్ధి చెందినపుడే చదువు చెప్పిన పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచి పేరు గండించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఇందిరా మలిరెడ్డి, పాఠశాల వ్యవస్థాపకులు రవీందర్ రెడ్డి బొమ్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి మలిరెడ్డి, ప్రిన్సిపాల్ రూపాంజలి బొమ్మ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ రామిరెడ్డి, శ్రేయోభిలాషి శాస్త్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బంటి, బాలు నేత, ఇర్ఫాన్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో సితారే గోల్డ్, డైమండ్స్ షోరూం ప్రారంభం





కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లిలోని మెట్రో క్యాష్ అండ్ క్యారీ ప్రక్కన సితారే గోల్డ్, డైమండ్ రెండవ ప్రీమియం జ్యువెలరీ షోరూమ్ ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద గౌడ్, ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి షో రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సితారే లోని ప్రతి గోల్డ్ జ్యువెలరీ హుయిడ్ హాల్ మార్క్ తో, ప్రతి డైమండ్, జెమ్ స్టోన్ కఠిన నాణ్యత ప్రమాణాలతో ఎంపిక చేయబడిందన్నారు. గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా సితారే గోల్డెన్ డైమండ్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించిందని తెలిపారు. అనంతరం సితారే గోల్డ్, జ్వెల్లర్స్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ కొంపల్లిలో కొత్త షో రూంను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిలో ముందుకు పోతున్న సుచిత్ర కొంపల్లి ఏరియాలలో కస్టమర్లకు మంచి డిజైన్లు అందించడమే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు.

# వైష్ణవి పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నా పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రిలు సంయుక్తంగా శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉదయాన్నే నిద్రలేవగానే కప్పు వేడివేడి టీ తాగందే చాలా మందికి రోజు ప్రారంభంకాదని, అలాంటి టీ ని వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్లు అందజేస్తూ వారి మన్ననలు పొందాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని సాయి బాలాజీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజన్న టీ కొట్టును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, ప్రజలనుండి నుండి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక వ్యక్తి జీవితాన్ని పూర్తిగా మార్చేసే దీక్ష అయ్యప్ప దీక్ష : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఒక వ్యక్తి జీవితాన్ని పూర్తిగా మార్చేసే దీక్ష అయ్యప్ప దీక్ష అని, అప్పటి వరకు ఉన్న ఆహార అలవాట్లు, శారీరక సౌకర్యాలు, జీవనశైలి మొత్తం పూర్తిగా మారిపోతాయని, ఒక మనిషిగా కాకుండా దేవుడి భక్తుడిగా దైవానికి ప్రతిరూపంగా మారిపోతాడు కనుక, అయ్యప్ప దీక్ష చేపట్టిన వారిని స్వామి అని పిలుస్తారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్, గాగిల్లాపూర్ ప్రాంతాలలో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.